


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం

అక్టోబర్ 16, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-





## నవంబరు 20న 'మహా' ఎన్నికలు!

288 స్థానాలకు ఒకే దశలో పోలింగ్

ఝూరండ్‌కు 2 దశల్లో.. నవంబరు 13, 20 తేదీల్లో..

దేశవ్యాప్తంగా 48 అసెంబ్లీ,

2 లోక్‌సభ నియోజకవర్గాలకూ ఉప ఎన్నికలు

ఐటీఐ, పాలిటెక్నిక్ చదివిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగం...

## తమ విజన్ వెల్లడించిన నారా లోకేశ్

స్కిల్ డెవలప్ మెంట్ అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు అంశంపై అధికారులకు దిశానిర్దేశం

స్కిల్ సెన్సస్ పైనా సమీక్ష..

మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యూయెలరీ పార్కు ఏర్పాటుపై చర్చ





## గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందించాలి

కార్యదర్శులు గురుకులాలను సందర్శించాలి

అద్దె భవనాల కిరాయి బిల్లులను చెల్లించండి

మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను పెంచండి

అధికారులతో సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి

# నౌకాదళానికి రామబాణం

దేశ రక్షణలో మరో ముందడుగు వీఎల్ఎఫ్ స్టేషన్.. రియల్ టైం కమ్యూనికేషన్‌లో అత్యంత కీలకం

నౌకల మధ్య మెరుగైన సమన్వయానికి దోహదం.. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం

పర్యావరణానికి హాని కలిగించకుండా స్టేషన్.. స్థానికులకు ఉద్యోగాలు.. పరిసరాల్లో ఆర్థికాభివృద్ధి

సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయాలను పక్కనబెట్టి.. దేశ హితం ముఖ్యమని చాటారు: రాజ్‌నాథ్‌సింగ్




హైదరాబాద్, అక్టోబరు 15 : దేశ రక్షణ దళాలకు అత్యంత అధునాతన ఆయుధాలు సమకూర్చడం ఎంత కీలకమో.. అధునాతన కమ్యూనికేషన్ వ్యవస్థ కూడా అంతే కీలకమని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. యుద్ధ సమయంలో గెలుపోటములను రియల్ టైం కమ్యూనికేషన్ నిర్ణయిస్తుందని, ప్రస్తుతం ప్రపంచ యుద్ధ పరిణామాలను గమనిస్తే ఈ విషయం స్పష్టమవుతుందని పేర్కొన్నారు. ఈ దిశగా తెలంగాణలో ఏర్పాటు కాబోతున్న వీఎల్ఎఫ్ నేవీ రేడార్ కేంద్రం దేశ రక్షణలో అత్యంత కీలకంగా మారనుందన్నారు. ముఖ్యంగా నౌకాదళాలకు ఈ స్టేషన్ రామబాణం కానుందన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా దామగుండంలో కేంద్ర నౌకాదళం ఏర్పాటుచేయనున్న 'వెరీ లో ఫ్రీక్వెన్సీ స్టేషన్'కు రాజ్‌నాథ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేడార్ స్టేషన్ నిర్మాణ ప్రణాళిక కాగితాల నుంచి కా ర్యాచరణకు చేరుకునేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో సహకరించారంటూ అభినందించారు. "దేశ ప్రయోజనాలకు సంబంధించి ఎంతో ప్రాముఖ్యం కలిగిన వీఎల్ఎఫ్ స్టేషన్‌కు మాజీ రాష్ట్రపతి, ప్రముఖ మిసైల్ శాస్త్రవేత్త అబ్దుల్ కలాం జయంతి రోజు శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉంది. దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రవర్తించడం రాజకీయం కాదని తన ప్రసంగంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పడం అద్భుతమైన విషయం. రాజకీయమంటే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కాదు.. దేశాన్ని ఏర్పాటు చేయడమన్న ఉద్దేశంతో ఆయన ఈ ప్రాజెక్టుకు పూర్తి సహాయ సహకారాలు అందించారు. ఇందుకు రేవంత్‌రెడ్డికి ప్రత్యేక అభినందనలు" అని రాజ్‌నాథ్ అన్నారు.

**నౌకాదళాలకు అత్యంత కీలకం..**

"నౌకాదళాలకు రియల్ టైం కమ్యూనికేషన్‌లో ఈ స్టేషన్ అత్యంత కీలకం కానుంది. సముద్రంలో ఉండే భారతీయ నౌకాదళం నౌకల మధ్య మరింత మెరుగైన కమ్యూనికేషన్ వ్యవస్థ

(మిగతా 2వ పేజీలో)

## విద్యా విషయాల్లో నిపుణుల

# అభిప్రాయాలే కీలకం

వాటిని కోర్టులు విచక్షణాధికారం ద్వారా పునఃస్థాపించలేవు

నిపుణుల కమిటీ ఒకటికి రెండుసార్లు పరిశీలించాకే తుది కీ


అభ్యర్థులు నేరుగా జవాబిచ్చేలా ప్రశ్నలను కోరుకోకూడదు

గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు చేయాలన్న పిటిషన్లు కొట్టేసిన హైకోర్టు

మెయిన్స్‌కు తొలగిన అడ్డంకులు.. 21 నుంచి పరీక్షల నిర్వహణ

హైదరాబాద్, అక్టోబరు 15 : రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు అడ్డంకి తొలగింది. జూన్ 9న జరిగిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేయాలంటూ దాఖలైన పలు పిటిషన్లను హైకోర్టు మంగళవారం కొట్టివేసింది. దీంతో మెయిన్స్‌కు అడ్డంకులు తొలగినట్లయింది. ఈ నెల 21 నుంచి పరీక్షలను టీజీపీఎస్సీ యథావిధిగా నిర్వహించనుంది. కాగా, విచారణ సందర్భంగా.. విద్యా సంబంధిత విషయాల్లో నిపుణుల అభిప్రాయాలే కీలకంగా ఉంటాయని, వాటిని కోర్టులు తమ విచక్షణాధికారం ద్వారా

(మిగతా 2వ పేజీలో)





## ఉచితాలను లంచంగా పరిగణించాలి

సుప్రీంకోర్టులో పిల్.. కేంద్రానికి నోటీసులు

న్యూఢిల్లీ: ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచితాలను లంచంగా పరిగణించాలన్న పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని కేంద్రం, ఎన్నికల కమిషన్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. ఎన్నికలకు ముందు ఉచితాలు ప్రకటించకుండా రాజకీయ పార్టీలను నిలువరించాలని కోరుతూ బెంగళూరుకు చెందిన శశాంక్ జే శ్రీధర దాఖలు చేసిన పిటిషన్‌ను పరిశీలించిన చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్నికల సంఘం స్పందన కోరింది. పార్టీలు ఇస్తున్న ఉచిత హామీల వల్ల ఖజానాపై అధిక భారం పడుతున్నదని, ఎన్నికల్లో ఓట్లు సంపాదించుకునేందుకు చేసే ఈ వాగ్దానాలను నెరవేర్చేందుకు అవసరమైన యంత్రాంగం ఏదీ లేదని శ్రీధర తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

## 'హంటర్ కిల్లర్స్' వచ్చేస్తున్నాయ్!

అమెరికా నుంచి 31 ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలుకు డీల్

చైనా సరిహద్దుల్లో మోహరించనున్న భారత్



# 18న ఎమ్మెల్యేలు, ఎంపీలతో బాబు భేటీ

ఇసుక దందా, లిక్కర్ సిండికేట్‌పై సీరియస్


పలువురు ఎమ్మెల్యేల తీరుపై విమర్శల వెల్లువ

కార్యకర్తల నుంచీ అధిష్ఠానానికి ఫిర్యాదులు

పార్టీకి, ప్రభుత్వానికీ అప్రతిష్ఠ తెస్తే సహించం


దందాల్లో కుటుంబసభ్యులున్నా ఊరుకోం..

తేల్చిచెప్పనున్నముఖ్యమంత్రి..



అమరావతి, అక్టోబరు 15 : మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలతో ఈ నెల 18న ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. ఈ సమావేశానికి రావాల్సిందిగా ఎంపీలు, ఎమ్మెల్సీలకు మంగళవారం సమాచారం వెళ్లినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. త్వ రలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలు కానుంది. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. వీటితోపాటు పలువురు ఎమ్మెల్యేల పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటన్నింటిపైనా అధినేత దృష్టి సారించనున్నట్టు (మిగతా 2వ పేజీలో)

# విద్యావిషయాల్లో నిపుణుల అభిప్రాయాలే కీలకం



పునఃస్థాపించలేవని స్పష్టం చేసింది. జోక్యం చేసుకోవడానికి అవకాశం ఉండదని తేల్చి చెప్పింది.సప్లిమెంటరీ నోటిఫికేషన్ ఇచ్చి పరీక్ష నిర్వహించడం చెల్లదని.. ప్రిలిమ్స్‌లోని ఏడు ప్రశ్నలకు తుది 'కీ'లో సరైన జవాబులు ఇవ్వలేదని, వాటికి మార్కులు కలిపి మళ్లీ జాబితా ఇవ్వాలని, పలు ప్రశ్నలను తొలగించి మళ్లీ ఫలితాలు ప్రకటించేలా ఆదేశించాలని, గ్రూప్–1 ప్రిలిమ్స్‌ను రద్దు చేయాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై జస్టిస్ పుల్ల కార్తీక్ ధర్మాసనం విచారణ చేపట్టింది. 1,721 మంది అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా 6,147 అభ్యంతరాలు వచ్చాయని, వీటిపై టీజీపీఎస్సీ సబ్జెక్టుల వారీగా ప్రఖ్యాత విద్యా సంస్థలకు చెందిన ప్రొఫెసర్లతో నిపుణుల కమిటీ వేసిందని హైకోర్టు తెలిపింది. "విషయ నిపుణుల అభిప్రాయాల ఆధారంగా 56, 59 సంఖ్య కలిగిన ప్రశ్నలను తొలగించి.. 115వ ప్రశ్నకు ఆప్షన్‌ను సవరించి ఫైనల్ కీని విడుదల చేసింది. పిటిషనర్లు సమర్పించిన అభ్యంతరాలను నిపుణుల కమిటీ ఒకటికి రెండుసార్లు పరిశీలించాకే ఫైనల్ కీ ఇచ్చారు. అభ్యర్థులు వారు నేరుగా సమాధానం ఇచ్చేలా ప్రశ్నలు రావాలని కోరుకోకూడదు. అర్హత కలిగిన, సమర్థులైన వ్యక్తులను ఎంపిక చేయడానికి పరీక్షలు నిర్వహిస్తారు. ప్రిలిమినరీ కేవలం అర్హత పరీక్ష మాత్రమే. అది అంతిమ ఎంపిక కాదు" అని హైకోర్టు వ్యాఖ్యానించింది. 'పూర్తిగా సాంకేతిక అంశాలను నిపుణులైన వ్యక్తులు, సంస్థలకు వదిలేయడమే ఉత్తమం. వచ్చిన అభ్యంతరాలన్నింటినీ నిపుణులు పరిశీలించిన తర్వాతే జూలై 7న ఫైనల్ కీ ఇచ్చారు. ప్రతివాదులు సమర్పించిన వివరాలు, సంబంధిత మెటీరియల్, సమాధానాలతో సంతృప్తి చెందాం. ఈ మేరకు పిటిషన్లను డిస్మిస్ చేస్తున్నాం' అని ధర్మాసనం పేర్కొంది. పలు సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల ద్వారా.. విద్యా సంబంధ విషయాల్లో నిపుణులు ఇచ్చే అభిప్రాయాల్లో కోర్టులు జోక్యం చేసుకోలేవని అర్థమవుతోందని పేర్కొంది. 'ప్రశ్నలను కోర్టులో విశ్లేషించడానికి అనుమతి అసలే ఉండదు. కేసులు పెండింగ్‌లో ఉండడం వల్లే చాలాకాలంగా నియామకాలు నిలిచిపోతున్నాయి. తాత్కాలికంగా నియమితులైనవారు తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నారు. మరోవైపు తగినంతమంది అధికారులు, సిబ్బంది లేక పాలనకు తీవ్ర విఘాతం కలుగుతున్నది' అని హైకోర్టు వ్యాఖ్యానించింది.

### హైడ్రా జీవోతో మీకేంటి ఇబ్బంది? పిటిషనర్లకు ప్రశ్న

హైడ్రాను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జారీచేసిన జీవో 99తో మీకు వచ్చిన ఇబ్బంది ఏంటి? అంటూ పలువురు పిటిషనర్లను జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం మంగళవారం ప్రశ్నించింది. ఏ అధికారంతో ఈ జీవోను సవాల్ చేస్తున్నారు? అని నిలదీసింది. హైడ్రా జీవోను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టింది. హైడ్రా చట్టప్రకారం వ్యవహరించాలని, అన్ని పత్రాలు, టైటిల్స్ పరిశీలించాకే చర్యలు చేపట్టాలని హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చారని, ఇంకా అభ్యంతరం ఏంటని అడిగింది. మీ భవనాలను కూల్చివేస్తే ప్రభుత్వం నుంచి పరిహారం కోరాలని, తమ ఉత్తర్వులు పాటించకపోతే కోర్టు ధిక్కరణ పిటిషన్లు వేసుకోవాలని సూచించింది. ఇన్ని మార్గాలు ఉండగా హైడ్రా జీవోను సవాల్ చేయాల్సిన అవసరం ఏంటి? అని ప్రశ్నించింది. ఈ పిటిషన్‌లో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలిచ్చింది. ఈ మేరకు విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

# నౌకాదళానికి రామబాణం

దీంతో సమకూరనుంది. దేశ రక్షణకు సంబంధించి ఇది ఎంతో కీలకం కానుంది. మనిషి, యంత్రం మధ్యలో సమన్వయం ప్రస్తుత తరంలో ఎంతో కీలకంగా కానుందని రక్షణ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. మెరుగైన కమ్యూనికేషన్ వ్యవస్థ రక్షణ రంగంలో ఎంతో కీలకం. ఉన్నతస్థాయి ఆదేశాలను క్షేత్రస్థాయిలో పంపించడం, సత్వర నిర్ణయాలు అమలు చేయడం, క్షేత్రస్థాయి నుంచి ఫీడ్ బ్యాక్ సేకరణలో ఈ కేంద్రం ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉండనుంది. గత వైఫల్యాలతో పాఠాలు నేర్చుకుని సురక్షిత భవిష్యత్తు కోసం దీనిని అభివృద్ధి చేస్తున్నాం. మన నౌకాదళం వద్ద పెద్దఎత్తున నౌకలున్నాయి. ఇండో పసిఫిక్ సముద్రం, బంగాళాఖాతంలో మన నౌకాదళం నౌకలు విస్తరించి ఉన్నాయి. దశాబ్దాలుగా ఫ్రాన్స్, ఆంగ్లేయులు సముద్రంపై ఆధిపత్యం చలాయిస్తూ వస్తున్నారు. నేడు మనం ఆ రంగంలో ఆధిపత్యం చలాయించాలంటే ఇలాంటి లో ఫ్రీక్వెన్సీ స్టేషన్ ఎంతో కీలకం. ఇది పూర్తి గా అత్యాధునిక టెక్నాలజీపై ఆధారపడి ఉంటుంది. భవిష్యత్తు అవసరాలకూ ఇది ఎంతో కీలకం కానుంది. వచ్చే ఎన్నో దశాబ్దాల వరకు మన నౌకాదళానికి ఈ కేంద్రం సురక్షితమైన కమ్యూనికేషన్ల వ్యవస్థను అందిస్తుంది. భారతీయ నౌకాదళాన్ని మరింత పటిష్ఠం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇలాంటి స్టేషన్ల నిర్మాణంతో మన దళాలను అత్యాధునిక, ఆత్మ నిర్భర్‌గా చేస్తున్నాం" అని రాజ్‌నాథ్ వివరించారు.

### పర్యావరణ సమస్యలుండవు..

"పర్యావరణ సమస్యలంటూ ఈ కేంద్రం గురించి స్థానికుల్లో అనేక అపోహలు వ్యాప్తి చేశారు. మీ అందరికీ నేను మాటిస్తున్నా.. పర్యావరణ సమస్యలపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ఎలాంటి పర్యావరణ సమస్యలు రాకుండా నిర్మాణం ఉంటుందని ఇప్పటికే నేవీ చీఫ్ అడ్మిరల్ పేర్కొన్నారు. నేను కూడా స్పష్టం చేస్తున్నా.. పర్యావరణానికి విఘాతం కలగకుండా స్టేషన్ నిర్మాణం ఉంటుంది. ఈ కేంద్రం నిర్మాణంలో అవసరమైతే స్థానికుల పునరావాసం గురించి కూడా ఏర్పాట్లు చేస్తాం. తమిళనాడు తిరునల్వేలిలోని ఐఎన్ఎస్ కట్టబొమ్మన్ వీఎల్ఎస్ ట్రాన్స్‌మిషన్ కేంద్రం గత 35 ఏళ్లుగా నౌకాదళాలకు సేవలందిస్తోంది. అక్కడ స్థానికంగా ఎలాంటి పర్యావరణ సమస్యలు రాలేదు. ఎవరైనా వెళ్లి చూడవచ్చు. ఈ కేంద్రం నిర్మాణంలో, పూర్తయ్యాక స్థానికులకు ఉద్యోగ అవకాశాలూ ఇస్తామని హామీ ఇస్తున్నా. ఇది కేవలం ఉపాధి అవకాశాల కోసమే కాదు.. పరిసర ప్రాంతాల అభివృద్ధికీ గ్రోత్ పోల్‌గా మారనుంది. శాంతికి సంబంధించిన అతిపెద్ద గ్యారంటీ మన నౌకాదళం. బంగాళాఖాతం, భారత సముద్ర జలాల్లో శాంతిని కొనసాగించడం మన ప్రాధాన్యం కావాలి. భారత్ చేస్తున్న ఈ ప్రయత్నంలో స్నేహపూర్వక దేశాలన్నీ కలిసి నడుస్తున్నాయి. మన పొరుగు దేశాలతోనూ స్నేహపూర్వకంగా ముందుకు వెళ్తున్నాం. దేశ రక్షణ విషయం వస్తే కులమతాలకు అతీతంగా అందరూ ఏకమవుతారని ఇక్కడి స్థానికులు చాటి చెప్పారు. ఇతర రాజకీయ పక్షాలు కూడా దేశ సురక్ష విషయంలో అంతా ఏకమై వచ్చారు" అని రాజ్‌నాథ్‌సింగ్ చెప్పారు.

### ఘనస్వాగతం

బేగంపేట: దామగుండం ప్రాజెక్టు శంకుస్థాపనకు వచ్చిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాత్‌సింగ్‌కు మంగళవారం బేగంపేట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఉదయం 11.35 గంటలకు బేగంపేటకు చేరుకున్న రాజ్‌నాథ్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ స్వాగతం పలికారు. శంకుస్థాపన పూర్తయిన అనంతరం 4.18 గంటలకు తిరిగి బేగంపేటకు చేరుకొని ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.


# గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందించాలి

హైదరాబాద్, అక్టోబరు 15 : ప్రభుత్వ గురుకుల విద్యాలయాల్లో నాణ్యమైన విద్యను అందించడానికి చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ గురుకుల విద్యా సంస్థల కార్యదర్శులతో మంగళవారం ఆయన సచివాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. విద్యాలయాల్లో బోధన తీరుపై నిపుణులతో పరిశీలన జరిపించాలని, అనంతరం ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇప్పించాలని చెప్పారు. విద్యార్థుల మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నామని, అధికారులు ఈ విషయాలకే పరిమితం కాకుండా బోధనలో నాణ్యతను పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గురుకుల విద్యాసంస్థల కార్యదర్శులు రోజూ ఒక విద్యాలయాన్ని సందర్శించి, పరిస్థితులను పరిశీలించాలని సూచించారు. ఒక పూట అక్కడే ఉండి అన్ని విషయాలను సమీక్షించాలని ఆదేశించారు. కార్యదర్శులు ఎన్ని విద్యాసంస్థలను సందర్శించారు.. ఏ ఏ అంశాలను గమనించారు.. ఎలాంటి చర్యలు చేపట్టారు? అన్న వివరాలతో ఈ నెలాఖరులోగా నివేదిక ఇవ్వాలన్నారు. కార్యదర్శులు పర్యటించి సమస్యలు పరిష్కరించడం ద్వారా సిబ్బందికి భరోసా ఏర్పడుతుందని చెప్పారు. అద్దె భవనాల్లో ఉన్న గురుకుల విద్యాలయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అద్దె భవనాల యజమాలతో మాట్లాడి, భవనాల్లో అన్ని సౌకర్యాలు కల్పించేలా చూడాలని, కిరాయి బిల్లులను వెంటనే చెల్లించాలని ఆదేశించారు. గురుకులాలను సందర్శించాలంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సమాచారమిచ్చామని, వారు సందర్శించే సమయాల్లో కార్యదర్శులు అందుబాటులో ఉండాలన్నారు. పెరుగుతోన్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ దృష్ట్యా అధికారులు అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకుని మెస్ చార్జీల పెంపుపై తుది నిర్ణయం తీసుకోవాలని



సూచించారు. వీటితో పాటు కాస్మెటిక్ చార్జీలు, ట్యూటర్ల చార్జీల పెంపుపైనా నిర్ణయం తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సమీక్షలో అధికారులు కె.రామకృష్ణారావు, సందీపకుమార్ సుల్తానియా, బుర్ర వెంకటేశం, గురుకుల విద్యాసంస్థల కార్యదర్శులు సైదులు, తఫ్సీల్ ఇక్బాల్, సీతాలక్ష్మి పాల్గొన్నారు.

# నవంబరు 20న 'మహా' ఎన్నికలు!




(నవంబరు 13, 20 తేదీల్లో) ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలను నవంబరు 23న ప్రకటిస్తారు. కాంగ్రెస్ నేత రాహుల్ రాజీనామా చేయడం వల్ల ఖాళీ అయిన వయనాడ్ (కేరళ)తో పాటు నాందేడ్ (మహారాష్ట్ర) లోక్‌సభ స్థానాలు, 48 అసెంబ్లీ నియోజకవర్గాలకు నవంబరు 13, 20న ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు సీఈసీ మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నవంబరు 23న ఓట్ల లెక్కింపు జరగనుందన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబరు 26న, ఝూర?ండ్ అసెంబ్లీ గడువు 2025 జనవరి 5న ముగుస్తున్నప్పటికీ రెండు రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసేందుకు ఈ నెల 29 వరకు గడువు ఇచ్చారు. నామినేషన్ల ఉపసంహరణకు నవంబరు 4 వరకు గడువు ఇచ్చారు. ఝూర?ండ్‌లో నవంబరు 13న జరిగే స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసేందుకు చివరి తేదీ అక్టోబరు 25 కాగా ఉపసంహరణకు అక్టోబరు 30 చివరి తేదీ. నవంబరు 20న జరిగే స్థానాలకు నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ అక్టోబరు 29 కాగా.. ఉపసంహరణకు నవంబరు 1 చివరి తేదీ. 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్రలో 9.63 కోట్ల మంది ఓటర్లు, 81 అసెంబ్లీ స్థానాలున్న ఝూర?ండ్‌లో 2.6 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరి 15లోపు జరగాల్సిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను కూడా ఇప్పుడే జరిపించాలని ఆమ్ ఆద్మీ పార్టీ నేత అరవింద్ కేజ్రీవాల్ కోరినప్పటికీ ఈసీ పట్టించుకోలేదు. నిజానికి హరియాణా ఎన్నికలను కూడా మహారాష్ట్రతో పాటే నిర్వహించాల్సి ఉన్నప్పటికీ జమ్మూకశ్మీర్‌తో కలిపి నిర్వహించింది. జమ్మూకశ్మీర్‌లో భద్రతా సమస్యల వల్ల మహారాష్ట్రను హరియాణా నుంచి వేరు చేశామని సీఈసీ తెలిపారు. మహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన, శరద్ పవార్ ఎన్సీపీ, కాంగ్రెసతో కూడిన మహా వికాస్ అఘాఢీకిబీ బీజేపీ, ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ ఎన్సీపీతో కూడిన మహాయుతి కూటమికి మధ్య హోరాహోరీ పోరు జరగనుంది. 2019లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 105 సీట్లు, శివసేన 56 సీట్లు గెలుచుకోగా.. ఎన్సీపీ 54, కాంగ్రెస్ 44 సీట్లు గెలుచుకున్నాయి. రాజకీయ పరిణామాలు మారి.. శివసేన కాంగ్రెస్, ఎన్సీపీలతో కలిసి (మహాయుతి) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అనంతరం శివసేన నుంచి ఏక్‌నాథ్ శిందే, ఎన్సీపీ నుంచి అజిత్ పవార్‌లు తమ వర్గం ఎమ్మెల్యేలతో బయటికొచ్చి.. బీజేపీ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 48 సీట్లలో కేవలం 9 సీట్లే గెలుచుకోగా, మహా వికాస్ అఘాఢీ 30 సీట్లు గెలుచుకుంది. తాజాగా శిందే సర్కారులోనూ విభేదాలు బయటపడుతున్నాయి. ఈ క్రమంలో మహా వికాస్ అఘాఢీ, మహాయూతి కూటముల మధ్య హోరాహోరీ పోరు జరగనుంది. ఇక 2019లో ఝూర?ండ్‌లో జేఎంఎం 30 సీట్లు, కాంగ్రెస్ 16 సీట్లు గెలుచుకోగా, బీజేపీ 25 సీట్లు సాధించింది. ఈ ఎన్నికల్లో కూడా జేఎంఎం–కాంగ్రెస్ కూటమిబీ బీజేపీ మధ్య గట్టి పోటీ నెలకొననుంది. కాగా, మహారాష్ట్రలో ఎన్నికలకు అతి తక్కువ సమయం ఇచ్చారని ప్రతిపక్ష పార్టీలు ఆరోపించాయి. కేవలం 35 రోజులే సమయం ఇచ్చారని విమర్శించారు. అదేసమయంలో ప్రభుత్వం భారీగా పథకాలు ప్రకటించుకునేందుకు ఈసీ అవకాశం కల్పించిందని కాంగ్రెస్ నేత విజయ్ ఆరోపించారు. అలాగే 288 స్థానాలున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఒకే దశలో ఎలా నిర్వహిస్తారని నిలదీశారు. ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టాలన్న ఆలోచనతోనే ఇలా చేశారని ధ్వజమెత్తారు. ఎన్ని కుట్రలు పన్నినా తమ కూటమిదే విజయమని ధీమా వ్యక్తం చేశారు.

## 18న ఎమ్మెల్యేలు, ఎంపీలతో బాబు భేటీ

తెలిపాయి. ముఖ్యంగా, ఇసుక దందా, మద్యం షాపుల దరఖాస్తుల్లో నడిచిన సిండికేట్ వ్యవహారాల్లో అక్కడకక్కడ కొందరు ఎమ్మెల్యేలు బెదిరింపులకు పాల్పడినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై 'ఆంధ్రజ్యోతి' కథనాలు ప్రచురించింది. ఈ వ్యవహారాలు సోషల్ మీడియాలోనూ వైరల్ అయింది. ఇలాంటి నేతలను గుర్తించి ఇప్పటికే అధిష్ఠానం వారికి గట్టి సంకేతాలు అందించింది. జిల్లాల్లో కొందరు ఎమ్మెల్యేల తీరుపై టీడీపీ కార్యకర్తలు సైతం అసంతృప్తితో ఉన్నారు. వారిని కట్టడి చేయాలంటూ చంద్రబాబుకు మొరపెట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యేలు, ఎంపీల భేటీ ఏర్పాటు అయినట్టు, ఈ భేటీలో అందరికీ అధినేత దిశానిర్దేశం చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా.. పార్టీ కట్టుబాట్లకు కట్టుబడి ఉండాల్సిందేనని చంద్రబాబు స్పష్టం చేయనున్నారు. అక్రమ, అవినీతి, అధికార దుర్వినియోగానికి సంబంధించిన వ్యవహారాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు వారి కుటుంబసభ్యులూ ఎక్కడా తల దూర్చడానికి వీల్లేదని గట్టిగా చెప్పనున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి అప్రతిష్ఠను తెచ్చే పనులు చేసినట్టు తన దృష్టికి వస్తే సహించేది లేదని, నాయకుడి నుంచి కార్యకర్త వరకు... అందరికీ ఇదే వైఖరి వర్తిస్తుందని చంద్రబాబు తేల్చిచెప్పనున్నారు. ఏ కొద్దిమందికో కాకుండా అందరినీ ఒకే హాలులో కూర్చోబెట్టి చంద్రబాబు మాట్లాడతారు. అయితే, తీవ్రమైన ఆరోపణలను ఎదుర్కొంటున్న కొందరు ఎమ్మెల్యేలను మాత్రం విడి విడిగా ఒక్కొక్కళ్లను పిలిపించి మాట్లాడతారు. పద్ధతి మార్చుకోవాలని, బరితెగింపును సహించేది లేదని వారికి స్పష్టం చేస్తారు. కాగా, దీని కొనసాగింపుగా శనివారం,పంతొమ్మిదో తేదీన కూడా మరో సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేలుగా లేని నియోజకవర్గ ఇన్‌చార్జులు, ముఖ్య నేతలతో ఈ సమావేశం జరుగుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఆయా నియోజకవర్గాల్లో రాజకీయ పరిస్థితి, సభ్యత్వ నమోదుకు సంబంధించిన అంశాలను ఈ భేటీలో సమీక్షించనున్నట్లు పేర్కొన్నాయి.

### ఐటీఐ, పాలిటెక్నిక్ చదివిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగం...

## తమ విజన్ వెల్లడించిన నారా లోకేశ్

50 వేల మంది బ్లూకాలర్, నర్సింగ్ ఉద్యోగుల అవసరం ఉందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 29 మోడల్ కెరీర్ సెంటర్లు మంజూరు కాగా, 12 ఇప్పటికే ప్రారంభమయ్యాయని అధికారులు తెలుపగా, మిగిలినవి కూడా సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు.

### నెలాఖరు నాటికి స్కిల్ సెన్సస్ పూర్తి చేయాలి

మంగళగిరి నియోజకవర్గంలో కొనసాగుతున్న స్కిల్ సెన్సస్ పురోగతిపైనా మంత్రి లోకేశ్ సమీక్షించారు. ఇప్పటివరకు 63,966 గృహాల్లోని 1,12,680 మందికి (42%) నైపుణ్య గణన పూర్తయిందని చెప్పారు. నియోజకవర్గంలో నెలాఖరు నాటికి స్కిల్ సెన్సస్ పూర్తిచేయాలని, ఇక్కడ గుర్తించిన లోపాలను సరిదిద్ది రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ కు శ్రీకారం చుడతామని అన్నారు. స్కిల్ సెన్సస్ డేటాను ఇన్ఫోసిస్ వంటి ప్రఖ్యాత సంస్థలతో ప్రీవాలిడేషన్ నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో కొత్తగా రాబోయే పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా స్కిల్ సెన్సస్ డేటా సిద్ధం చేయాలని చెప్పారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులతో రాష్ట్రంలోని ప్రధాన కంపెనీల హెచ్ఆర్ లతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకోవాలని సూచించారు.

### మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యుయెలరీ పార్క్ ఏర్పాటు

మంగళగిరి నియోజకవర్గంలో జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు ఏర్పాటుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. కర్నాటకలోని ఉడిపిలో ఉన్న జెమ్స్ అండ్ జ్యుయలరీ సెంటర్ ను అధ్యయనం చేశామని, త్వరలో ఆ సంస్థ అధికారులను రాష్ట్రానికి ఆహ్వానించి, వారి సూచనలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. విశాఖపట్నంలో 7 ఎకరాల విస్తీర్ణంలో నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని లోకేశ్ కోరారు. స్కిల్ డెవలప్ మెంట్ విభాగం అభివృద్ధి చేస్తున్న నైపుణ్యం పోర్టల్ ను కేంద్ర ప్రభుత్వ జాబ్ పోర్టల్ తో అనుసంధానించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.



# 'హంటర్ కిల్లర్స్' వచ్చేస్తున్నాయ్!

### అమెరికా నుంచి 31 ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలుకు డీల్

### చైనా సరిహద్దుల్లో మోహరించనున్న భారత్

న్యూఢిల్లీ, అక్టోబరు 15: చైనా, పాకిస్థాన్‌ల వెంబడి సరిహద్దులు, హిందూ మహాసముద్ర ప్రాంతాల్లో సైనిక శక్తిని పెంచుకునే దిశగా భారత్ మరో ముందడుగు వేసింది. దీనికోసం ఆకాశంలో నిరంతరం నిఘాపెట్టే 'హంటర్ కిల్లర్' డ్రోన్లను రంగంలోకి దించనుంది. ఈ మేరకు అత్యాధునిక ఎంక్యూ–9బీ సాయుధ ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలు చేసేందుకు అమెరికాతో కీలక ఒప్పందం చేసుకుంది. అమెరికన్ డిఫెన్స్ మేజర్ జనరల్ అటామిక్స్ నుంచి దాదాపు 33,615 కోట్ల వ్యయంతో 31 ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలుకు ఈ ఒప్పందం కుదిరింది. ఢిల్లీలో భారత రక్షణశాఖ ఉన్నతాధికారులు మంగళవారం ఈ డీల్‌పై సంతకాలు చేశారు. అమెరికా నుంచి ఎంక్యూ–9బీ సాయుధ డ్రోన్ల కొనుగోలుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల కేబినెట్ (సీసీఎస్) గతవారం ఆమోదం తెలిపింది. దీంతో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలకు కొన్ని వారాల ముందే ఈ డీల్ ఖరారైంది. ఈ 31 డ్రోన్లలో భారత నౌవికాదళానికి 15, వాయుసేనకు 8, సైన్యానికి 8 చొప్పున కేటాయిస్తారు. ఎంక్యూ–9బీ 'హంటర్ కిల్లర్' డ్రోన్ అనేది ఎంక్యూ–9 'రీపర్' డ్రోన్‌కు అడ్వాన్స్‌డ్ వెర్షన్. 2022 జూలైలో అఫ్ఘానిస్థాన్ రాజధాని కాబూల్ నడిబొడ్డున అల్–ఖైదా నాయకుడు అల్–జవహరిని మట్టుబెట్టిన హెల్‌ఫైర్ క్షిపణిని ప్రయోగించింది ఎంక్యూ–9 డ్రోన్ నుంచే. దాన్ని అప్‌గ్రేడ్ చేసి ఎంక్యూ–9బీ డ్రోన్లను తీసుకొచ్చారు. ఇవి ఎక్కువ ఎత్తులోనూ ఏకబిగిన 35 గంటలకుపైగా గాల్లో ఎగరగలవు. నాలుగు హెల్‌ఫైర్ క్షిపణులు, 450 కిలోల వరకు బాంబులను మోసుకెళ్లగలవు.



## ప్రభుత్వ పాఠశాలలో ఆకతాయిల విధ్వంసం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 15

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలో గల ప్రాథమిక మరియు ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో గుర్తుతెలియని ఆకతాయిలు విధ్వంసం సృష్టించారు, 8 ప్యాన్లను, బెంచిలను, తరగతి గదిలోని డోర్లను కొన్నిచోట్ల పూర్తిగా, కొన్ని చోట్ల పాక్షికంగా ధ్వంసం చేశారు. దాంతో లక్షకు పైగా నష్టం చేయకూరింది. దీంతో పాఠశాల సిబ్బంది పోలీసులకు సమాచారం అందించడంతో వారు విచారణ జరుపుతున్నారు.



## ధర్మాజీపేట గాంధీ తండా నూతన కార్యవర్గం ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 15

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ధర్మాజీపేట గాంధీ తండా వాసులు నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా అంగోత్ శేఖర్ నాయక్, ఉపాధ్యక్షులుగా నగవత్ సురేందర్ నాయక్ ను తండా వాసులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో ధర్మాజీపేట గాంధీ తండావాసులు పాల్గొన్నారు.




## మోడల్ స్కూల్ సైన్స్ టీచర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 15 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటీక్యాల్ మోడల్ టీజీటీ సైన్స్ పోస్టుకు అర్హత గల అబ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహనిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కొల్లురి సంతోష్ ఒక ప్రకటన లో తెలుపడ%శీ% జరిగింది. పోస్టుకు కావల్సిన అర్హతలు1. బీస్సి ం బి ఎడ్ ం టెట్ నోట్ : బి .ఎడ్ మెథాడాలజి లలో ఫిజికల్ సైన్స్ లేదా బాయలోజికల్ సైన్స్ కల్గి ఉండవలెను.ధరఖాస్తు చివరి తేది'. 18-10-2024 (శుక్రవారం )డెమో తేది 19-10.2024 (శనివారం)సమయం: ఉదయం: 10. గం? నుండి. అప్లికేషన్లు తీసుకొనబడునని టి ఎస్ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీ ఇటిక్యాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటన లో తెలియజేశారు.

## సీఎం కప్ టార్చ్ ర్యాలీని క్రీడాకారులు విజయవంతం చేయాలి

### - స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సైదులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి



సీఎం కప్ 2024 నిర్వహణలో భాగంగా రాష్ట్రంలోని 33 జిల్లాలలో టార్చ్ ర్యాలీ నిర్వహణలో భాగంగా టార్చ్ ర్యాలీ జనగామ జిల్లా నుండి యాదాద్రి భువనగిరి జిల్లాకు ప్రవేశిస్తుంది అక్కడినుండి ఈ నెల 17వ తేదీన ఉదయం 8 గంటలకు యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం కప్ టార్చ్ ర్యాలీని యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ కార్యాలయం నుండి భువనగిరి ఫోర్ట్ వరకు నిర్వహించబడుతుందని స్పోర్ట్స్ క్లబ్ నారాయణపురం వ్యవస్థాపక అధ్యక్షులు సిలివేరు సైదులు ఒక ప్రకటనలో తెలపడం జరిగినది.గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను తయారు చేయాలని ఉద్దేశంతోటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి సీఎం కప్ పోటీల అవగాహన కోసం నిర్వహించేటటువంటి సీఎం కప్ టార్చ్ ర్యాలీని క్రీడాకారులు యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో టార్చ్ ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము సిలివేరు సైదులు స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు నారాయణపురం.



## మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు నివాళులర్పించిన చైర్మన్ భార్గవ్, కౌన్సిలర్లు

మిర్యాలగూడ, అక్టోబర్ 15:-( వార్త మిర్రర్) తుది శ్వాస వరకు భారతమాత సేవలో తరించి యువత భవిత కోసం తపించిన మహా తపస్వి మాజీ రాష్ట్రపతి ఏ పీ జే అబ్దుల్ కలాం అని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. మంగళవారం అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఛాంబర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు తిరునగరు నాగలక్ష్మీ భార్గవ్, అమృతం దుర్గాసత్యం, పత్తిపాటి సంజాత నవాబ్, చిదళ్ళ సత్యవేణి శ్రీనివాస్, తిరుమలగిరి స్వర్ణలత వజ్రం, సాధినేని స్రవంతి శ్రీనివాస్, ఎండీ.సాదేఖా ఖాదర్, మలగం రమేశ్, బంటు రమేశ్, ఎంఎ.సలీమ్, బీజేపీ ఫ్లోర్ లీడర్ చిలుకూరి రమాదేవి శ్యామ్, తలకోల సుజాత, ఉబ్బపల్లి మధు పాల్గొన్నారు.

# సర్కారు ఫీజులు చెల్లింపులు చెయ్యకపోతే చదువులు కొనసాగేదెలా

### ఫీజులపై సర్కారు నిర్లక్ష్యం కళాశాలల కఠినత్వం

### గత మూడేళ్లుగా మంజూరు కానీ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు

దేవరకొండ అక్టోబర్ 15 వార్త మిర్రర్::గత మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న పీజీ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్పు తక్షణమే విడుదల చేయాలని,విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ డిగ్రీ పేజీ కళాశాలలు ఈ నెల 14 నుండి రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కళాశాలలో నిర్వధిక బందును నిర్వహిస్తుందని, దీనివల్ల విద్యార్థుల తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం నాడు పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ...నాన్ ప్రొఫెషనల్ 2000 కోట్లు ప్రొఫెషనల్ 4000 కోట్లు గాను పెండింగ్ ఉపకార వేతనాలు ఉన్నాయని,2021 -22 ప్రభుత్వం విడుదల చేసిన బకాయలు 30% 2022 -23 గాను 20%,2023 -24 గాను జీరో పర్సెంట్ బకాయిలు ఉండడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నిర్వాదిక బంద్ నిర్వహిస్తున్నాయన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వి విడుదల చేయకపోవడంతో ఈ నిర్వాదిక బంధు నిర్వహిస్తున్నట్లు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు చెబుతున్నాయని,ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని ఆయన విమర్శించారు.ఇప్పటికే గత మూడు ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో



విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ఈ విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని,ప్రైవేట్ విద్యాసంస్థల అసోసియేషన్లతోనే ప్రభుత్వం చర్చలు జరిపి విద్యార్థుల సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. 2024, 2025 విద్యా సంవత్సరం గాను ఇప్పటివరకు స్కాలర్షిప్ ఈపాస్ ఆన్లైన్ డేట్ ప్రభుత్వం ఇవ్వలేదు కానీ బీసీ స్కాలర్షిప్స్ 1500 కోట్లు రిలీజ్ చేస్తున్నామని చెప్పిందన్నారు.స్కాలర్షిప్స్ ఆన్లైన్ డేట్ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం రిలీజ్ చేసిన 1500 కోట్ల బీసీ స్కాలర్షిప్స్ ఉపకార వేతనాలు ఏమయ్యాని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ సహాయ కార్యదర్శి ఎనిమల్ల సాయి, నాయకులు బొల్లె అరవింద్, అరుణ్, శశి, జగదీశ్ తదితరులు ఉన్నారు.

# మనిషికి భూలోకం శాశ్వతం కాదు పరలోకమే శాశ్వతం

### ఘనంగా సీరతున్ నబి జల్సా

### అతిధులకు యువకులు భారీ ర్యాలీతో స్వాగతం

దేవరకొండ అక్టోబర్ 14 వార్త మిర్రర్ ::ప్రస్తుత తరుణంలో మనిషి స్వార్థపూరితమైన నా,నేను, నాకు అనేటువంటి జీవితం కొనసాగిస్తున్నాడని,భూలోకం మనిషికి శాశ్వతం కాదని పరలోకం శాశ్వతమని,భూలోకంలో చేసిన ప్రతి పనికి పరలోకంలో అల్లాకు జవాబు చెప్పాల్సి ఉంటుందని హాజ్రాత్ మౌలానా సయ్యద్ ఎహేసానోద్దీన్, హజరత్ మౌలానా అమిరుల్లా ఖాన్ అన్నారు. దేవరకొండ పట్టణంలో నిర్వహించిన 34వ సిరతున్ నబి జల్సా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వీరితోపాటు హాజ్రత్ మౌలానా అతీఖ్ అహ్మద్,హాజ్రత్ మౌలానా అక్బర్,హాజ్రత్ మౌలానా అబ్దుల్ ఖవి,ముఫ్తి మహ్మద్ జావిద్ హుస్సేన్ ఖాస్మి,మౌలానా హాఫీజ్ ఎఫ్తేఖార్,జనాబ్ ఆజీజ్ నాతే షరీఫ్ ముఖ్య అతిథులుగా పాల్గొని వారి అమూల్యమైన ప్రసంగాన్ని వినిపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సమాజాన్ని అనేక చెడులు రుగ్మతలు పట్టిపీడిస్తున్నాయని, వీటిని నిర్మూలించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా దైవ విశ్వాసులపై ఈ బాధ్యత మరింత ఎక్కువగా ఉందన్నారు. చావు పుట్టుకల మధ్యన ఉన్న జీవితం ఒక పరీక్షలు వంటిదని దీనిపైనే సాఫల్య వైఫల్యాలు ఆధారపడి ఉంటాయని అన్నారు.అనంతరం అతిథులకు శాలువాలతో



సత్కరించి వారి దువా ను పొందారు. ఈ జల్సాలో మహిళలు, యువకులు, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ జల్సా కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కమిటీ అధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ రహత్ అలీ,ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్, గౌరవ అధ్యక్షులు మహ్మద్ షబ్బీర్ అహ్మద్, ఇలియాస్ పటేల్, ఖాజా మోహినొద్దీన్, ఈద్ కమిటీ సభ్యులు, ముస్లిం యువత,తదితరులు పాల్గొన్నారు.



## అత్యోదయ లక్ష్యమే బిజెపి మూల సిద్ధాంతం

దేవరకొండ అక్టోబర్ 15 వార్త మిర్రర్ :

దేవరకొండ పట్టణం స్థానిక విష్ణు కాంప్లెక్స్ లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతల వెంకటేష్ యాదవ్ మరియు బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్ పాల్గొని షాప్ టు షాప్ తిరుగుతూ బిజెపి సభ్యత్వాలను చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుంది అని గత 10 సంవత్సరాలలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి దీనికి నిదర్శమని బిజెపి మూల సిద్ధాంతమే చిట్టచివరి పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరువ అయ్యే అత్యుదయ సిద్ధాంతం అని ఈ దేశానికి మూలాధారమైన సనాతన ధర్మ రక్షణకు బిజెపి కాబట్టి అయోధ్య లో రామ్ మందిరం ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసుకునేల చేసింది అన, ప్రతి కేంద్ర ప్రభుత్వ పథకం లోను మధ్యతరగతి పేదలకు పెద్దపీట వేసిన విషయం ప్రజలందరికీ స్పష్టంగా పదేళ్లలో అర్థం అవుతుందని దేశ అభివృద్ధి కోసం పాటుపడే భారతీయ జనతా పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాలని కార్యకర్తలు అందరూ కూడా పార్టీ కోసం కష్టపడి పని చేయాలని సూచించారు.




## ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలకు హై స్కూల్ ఉపాధ్యాయులు ఓటు నమోదు ప్రారంభం

మిర్యాలగూడ, అక్టోబర్ 15:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలంలోని జప్తి వీరప్పగూడెం హైస్కూలులో ఉపాధ్యాయ శాసనమండలి ఓటరు నమోదు కార్యక్రమాన్ని పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యడవల్లి దామోదర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో ఉన్నత విద్యా సంస్థలలో పనిచేసే ఉపాధ్యాయులు అందరూ ఓటు నమోదు చేసుకోవాలని దీనికి 1 నవంబర్ 2018 నుంచి 30 అక్టోబర్ 2024 మధ్యకాలంలో ఉన్నత విద్యాసంస్థల్లో మూడు సంవత్సరాలు పని చేసినటువంటి వారు అర్హులని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్గా నమోదు చేసుకోవాలని గతంలో నమోదైనటువంటి ఓటర్లు కూడా ప్రస్తుతం నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటర్ నమోదు చేసుకోవడానికి ఉపాధ్యాయుల యొక్క సర్వీస్ సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఓటరు గుర్తింపు కార్డు, చిరునామా తదితర వివరాలతో పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కందుల వెంకటరెడ్డి, గుర్రం రమేష్ , జిల్లా బాధ్యులు గుడిపాటి కోటయ్య, అంబటి శ్రీను లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి శిరీష ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య ,పోరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, వట్టె మాధవి, టి. శ్రీనివాస రెడ్డి, జలరాం, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.




## వార్డు కమిటీలను ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా ఏర్పాటు చేయాలి

### - మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ అక్టోబర్ 15:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని 48 వార్డు కమిటీలు సజావుగా ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కోరారు. మంగళవారం స్థానిక మున్సిపల్ మీటింగ్ హాలులో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో భార్గవ్ మాట్లాడుతూ ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా కమిటీలు ఏర్పాటు చేయాలని కౌన్సిలర్లను కోరారు. కమిటీకి వార్డు కౌన్సిలర్ చైర్మన్గా, వార్డు ఆఫీసర్ కన్వీనర్ గా, స్వయం సహాయక సంఘాల నుండి ఇద్దరు, ఒక ఎస్సి, ఎస్టీ, బిసి, ముగ్గురు సాధారణ సభ్యులను నియమించాలని కమిషనర్ ఎండీ.యూసుఫ్ కోరారు. కమిటీల ఏర్పాటు వెంటనే పూర్తి చేసి తనకు సమర్పించాలని ఆయన కోరారు.

## పద్మశ్రీ గ్రహీత జానపద కళాకారుడు కిన్నెర మొగులయ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన

### సహస్ర సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెట్ల అరుణ్ సాగర్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి



హయత్ నగర్ కు తన సొంత పనిపై వచ్చిన జానపద కళాకారుడు పద్మశ్రీ గ్రహీత కిన్నెర మొగులయ్య (దర్శనం మొగులయ్య) ను మర్యాదపూర్వకంగా కలిసిన సహస్ర సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెట్ల అరుణ్ సాగర్ ఈ సందర్భంగా12 మెట్ల కిన్నెర కళ అలాగే ఆ కళ ను ప్రపంచానికి పరిచయం చేసిన ప్రస్థానం , భీమ్లా నాయక్ టైటిల్ సాంగ్ పాట బహుళ ప్రజాదరణ పొందిందని మీకు మళ్ళీ సినిమా అవకాశాలు ఎందుకు రాలేదని సినిమాలో అవకాశాలు ఎలా ఉన్నాయని చివరగా వారి ప్లాటు కబ్జా చేసిన విషయాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు కల్లెట్ల అరుణ్ సాగర్




## కాంగ్రెస్ నేత బర్త్ డే డీజే ర్యాలీతో హల్ చల్... నేతలపై కేసు నమోదు చేసిన పోలీసులు

మిర్యాలగూడ, అక్టోబర్ 15:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో సోమవారం సాయంత్రం 5.30 గంటల నుండి రాత్రి వరకు బంగారుగడ్డ నుండి రాజీవ్ చౌక్ వరకు కాంగ్రెస్ నేత చిలుకూరు బాలు బర్త్ డే పేరుతో అనుమతి లేని డిజెతో ర్యాలీ హంగామా చేసిన వారిపై టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డకు చెందిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలకృష్ణ తన కార్యకర్తలతో కలిసి తన పుట్టినరోజు వేడుకల కోసం ప్రభుత్వ అధికారుల ఉత్తర్వులను ఉల్లంఘించి, ఎలాంటి అనుమతి లేకుండా ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఒక డీసీఎంలో డీజే బాక్సుల సౌండ్ పెట్టి న్యూసెన్స్ క్రియేట్ చేసిన కారణంగా డీజే ను సీజ్ చేశామని పోలీసులు తెలిపారు. అంతే కాకుండా సదరు చిలుకూరి బాలకృష్ణ, నిర్వాహకులపై, డీజే యజమానీపై కేసులు నమోదు చేశామని టూ టౌన్ పోలీసులు తెలిపారు.

# నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా ఈ నెల 17నుండి నిరసన మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



మిర్యాలగూడ, అక్టోబర్ 15:-నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 17 నుండి సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నిత్యావసర వస్తువుల ధరలను వ్యతిరేకంగా పెంచుతూ సామాన్య ప్రజలపై మోయలేని భారం మోపుతుందని ఆరోపించారు. ఒకపక్క నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల మరోపక్క ప్రజలపై పన్నులు వేస్తూ పేద ప్రజలపై మోయలేని ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా, రైతన్న, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని వాటిని నిరసిస్తూ పట్టణ, మండల, జిల్లా కేంద్రాలలో నిరసనలు తెలపనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ప్రజలకు విద్యా వైద్యం అందుబాటులో లేకుండా పోయిందని, రోజు రోజుకు నిరుద్యోగం పెరుగుతుందని, అవినీతికి అంతం లేకుండా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే పాలన సాగిస్తున్నట్లు ఉందని ధ్వజమెత్తారు. ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకొని కాలం గడుపుతూన్నారని రాజకీయ విలువలు పూర్తిగా దిగజారిపోయాయని చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు ప్రోత్సహిస్తూ ప్రజలను పట్టించుకోవడంలేదని వాటిని నిరసిస్తూ ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. త్వరలో మిర్యాలగూడలో జరగబోయే సిపిఎం జిల్లా మహాసభల సందర్భంగా ఈనెల 21న ఆహ్వాన సంఘం సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీష్ చంద్ర, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, వినోద్ నాయక్, శశిధర్రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, ఎస్కే.ఆయూబ్, రేమిడాల పరశురాములు, ఎండి.అంజద్, వరలక్ష్మి, తిరుపతి రామ్మూర్తి, పి.రామ్మూర్తి, పాపానాయక్, దయానంద్, కోటిరెడ్డి, దేశిరం నాయక్, రామారావు, నాగేశ్వర్ నాయక్ పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్ మెంట్ ని వెంటనేవిడుదల

## ఆర్డీవో కు వినతి పత్రం అందజేసిన డిగ్రీ పీజీ కళాశాల యజమాన్యం



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 15

పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ ని వెంటనేవిడుదల చేయాలని కోరుతూ తెలంగాణ ప్రయివేటు డిగ్రీ,పీజీ కళాశాలల యాజమాన్య సంఘం టి పి డి పి ఎమ్ ఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చౌటుప్పల్ మండల కేంద్రంలోని టి పి డి పి ఎమ్ ఏ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ ని ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా టి పి డి పి ఎమ్ ఏ మహాత్మాగాంధీ యూనివర్సిటీ అసోసియేట్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత 03 సంవత్సరాలుగా మండల వ్యాప్తంగా టోకెన్స్ వచ్చినవి 2.60 కోట్లు, పెండింగ్ లో ఉన్నవి 70 లక్షలు రావాలి. అట్లాగే రాష్ట్ర వ్యాప్తంగా 4300 కోట్లు పెండింగ్ లో ఉన్నాయి. గత ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ ని పెండింగ్ పెడితే అప్పటి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లను ఖచ్చితంగా విడుదల చేసి ప్రయివేట్ కళాశాలను ఆదుకుంటామని హామీ ఇచ్చి ఇప్పుడు అధికారం చేపట్టి 10 నెలలు అవుతున్నా కూడా, టి పి డి పి ఎమ్ ఏ కమిటీ ముఖ్యమంత్రి మంత్రుల చుట్టు అనేక సార్లు తిరిగినా కూడా ఫలితం లేకపోవడంతో దసరా సెలవుల అనంతరం నిరవధిక బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. ఆర్డీవో ఆఫీస్ ముట్టడి చేయడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం ఆర్డీవో వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరరెడ్డి, బాలరాజు, ఎస్ఎఫ్ఐ,ఏ ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు పల్లె శివ, కొండూరు వెంకటేష్, తీగుళ్ల శ్రీనులు, అరవిందో జూ,, ప్రతిభ, జె బి యం ఓకేషనల్ కాలేజ్ ప్రిన్సిపాల్స్ చిలువేరు దుర్గయ్య, చిలువేరు శ్రీను, జంగయ్యలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయత్రి, నలంద, మాతృశ్రీ డిగ్రీ కళాశాలల కరస్పాండెంట్స్ సుభాష్ రెడ్డి, వల్లమల రాజశేఖర్, సిహెచ్ శ్రీనివాస్, కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆంజనేయులు, విష్ణు కుమార్, మహేందర్ రెడ్డి, కళాశాలల యాజమాన్య సభ్యులు వాలుగొండ శ్రీనివాస్, కట్టెల లింగస్వామి, అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎస్సీ ఎస్టీ కేసుపై జగిత్యాల డిఎస్ పి విచారణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 15

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తాట్లవాయి గ్రామానికి చెందిన పాలెపు సురేష్ వ/సాయిలు, 32 సంవత్సరాలు, ఎస్సీ మాదిగ అనునతడిని అదే గ్రామానికి చెందిన ఆకుల మల్లేశం వ/దుమ్ములు, ము కాపు మరియు నందగిరి గోపాల్ ముదిరాజ్ అనే వ్యక్తులు కులం పేరుతో దూషించి చేతులతో కొట్టిన విషయమై పిర్యాది పాలెపు సురేష్ ఫిర్యాదుపై సోమవారం రోజున రాయికల్ పోలీస్ స్టేషన్లో ఆ ఇద్దరిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయినది. కాగా కేసు దర్యాప్తు చేయడానికి మంగళవారం రోజు జగిత్యాల డిఎస్పీ ఈ కేసు గురించి తాట్లవాయి గ్రామానికి వచ్చి నేర స్థలమును పరిశీలించి, సాక్షులను విచారించినారని రాయికల్ పోలీస్ లు తెలిపారు.

## ప్రైవేటు కళాశాలలకు సంపూర్ణ మద్దతు తెలిపిన విద్యార్థుల రాజకీయ పార్టీ

### - బంద్ కు పిలుపునిచ్చిన జిల్లా అధ్యక్షుడు కేతావత్ బాబురామ్



దేవరకొండ అక్టోబర్ 15 వార్త మిర్రర్ ::::::

గత మూడు సంవత్సరాలుగా ప్రైవేట్ జూనియర్ డిగ్రీ పారామెడికల్ కళాశాలకు అందాల్సిన ఆర్ డి ఎఫ్ బకాయి నిధులను ప్రభుత్వం విడుదల చేయకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ బుధవారం నాడు బందుకు పిలుపు ఇస్తున్నట్లు విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ బాబురామ్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డీఎఫ్ బకాయి నిధు లు అందక కళాశాలలు అధ్వాన స్థితిలో ఉన్నాయని ఆయన అన్నారు. నిధులు లేక కళాశాలలో నడపలేని స్థితిలో యజమాన్యం ఉందని వారి వల్ల విద్యార్థుల భవిష్యత్తు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉందని వారు తెలిపారు. వారికి సంపూర్ణ మద్దతును విద్యార్థుల రాజకీయ పార్టీ ఇస్తుందని వారు తెలిపారు. బుధవారం నాడు కళాశాలలతో పాటు రాస్తారోకో నిర్వహిస్తామని కళాశాల యజమాన్యాలు సహకరించాలని వారు కోరారు.



## అమ్మవారి మండపంలో ప్రత్యేక పూజలు చేసిన మల్లి కంటి వీరన్న

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 15... తార్నాకలోని త్రిబుల్ ఎస్ యువసేన చైర్మన్, ఎక్స్ ఆర్మీ మామిడాల సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపాన్ని బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న సాయి ఫ్రెండ్స్ తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.



## మిర్యాలగూడ మండలంలో 450 దూడలకు గాలి కుంటు వ్యాధి టీకాలు

మిర్యాలగూడ, అక్టోబర్ 15:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలంలో 3 నెలలు పైబడిన 450 దూడలకు గాలికుంటు వ్యాధి టీకాలు మంగళవారం వేసినట్టు మండల పశు వైద్యాధికారి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి విలేఖరులకు తెలిపారు. మిర్యాలగూడ పట్టణ పశువైద్యశశాల పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ రావు, విఏ ఆసీమ్, ఓఎస్ లు నారాయణ, శ్యాంలు, గోపాలమిత్రలు, శ్రీను, ప్రవీణ్, నాగమ్మ, శ్రీనులు మిర్యాలగూడ మండలంలోని నందిపాడు, ఆలగడప పశువైద్యశాల పరిధిలోని తుంగపాడు గ్రామంలో డాక్టర్ రమాదేవి, విఏ సుబానా, శ్రీకాంత్, ఓఎస్ వాళ్యా, విజయ, గోపాలమిత్రలు వెంకట్ రెడ్డి, అశోక్, తుంగపాడు పివిసి పరిధిలోని తడకమల్ల గ్రామంలో డాక్టర్ జ్ఞానేశ్వర్ ప్రసాద్, విఎల్ఓ నజీర్, జెవిఓ జానిపాషా, కృష్ణ, ఓఎస్ నర్సయ్య, ఎఎంలు వెంకట్ రెడ్డి, విజేందర్, సతీష్, ప్రభాకర్, సందీప్ లు గ్రామాలలో సిబ్బందితో టీకాలు వేశారని తెలిపారు. నెల రోజుల పాటు జరిగే కార్యక్రమాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## గల్ఫ్ లో మరణించిన దాసరి బాబన్న కుటుంబానికి చేయూత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 15

జిడబ్ల్యూఏసి సైనికుడిగా గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం "ఎన్ఆర్ఐ పాలసీ" సాధనలో భాగంగా అనునిత్యం పోరాడుతూ "గల్ఫ్ కార్మికుల మహా పాదయాత్ర "లో మొదటి నుండి ముగింపు అసెంబ్లీ వరకు 1009 కిలోమీటర్లు నడిచి, పోరాడి పెద్దన్నగా నిలబడ్డా మన దాసరి బాబన్న అకస్మాత్తుగా 17/09/2024 గుండె పోటుతో ఓమన్ లో మరణించడం జిడబ్ల్యూఏసి సంస్థకు మరియు వారి కుటుంబానికి తీరని లోటు, మీకు మన జిడబ్ల్యూఏసి కుటుంబం తరఫున వారికీ ఘనమైన నివాళులు అర్పిస్తు దుఃఖ సాగరంలో మునిగి ఉన్న మీ కుటుంబానికి మేమున్నామని మన జిడబ్ల్యూఏసి కుటుంబం అందరు తమకి తోచిన విదంగా ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పాదాభివందనాలు..మంగళవారం రోజున వారి స్వగృహం బోయిన్ పెల్లి పట్టణం లోని బాబన్న కుటుంబానికి 80,000 రూపాయలు జిడబ్ల్యూఏసి దుబాయ్ తరపున అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మన జిడబ్ల్యూఏసి దుబాయ్ అధ్యక్షులు కటుకం రవి, చేందుర్తి మండలం అధ్యక్షులు మోతె రాములు, జగిత్యాల జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి సత్యం, రాష్ట్ర సెక్రటరీ బిజిలి దేవయ్య, కువైట్ మహేందర్, యదా సుధాకర్, పుల్ల సాగర్, ముక్కెర వినోద్, గంగిపెల్లి రాజశేఖర్, చిట్ల మధు, రవి, సాయి, బాబు మరియు ఇతర మన సైనికులు పాల్గొన్నారు.



## ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మునుగోడు నియోజకవర్గం బిజెపి సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానంలో ఉండాలి

### - బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్ రెడ్డి..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 15 భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదు చౌటుప్పల మున్సిపాలిటీలో పోలింగ్ బూతులు 36, 37లలో ఇంటింటికి తిరిగి సభ్యత్వాలు చేయించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జి ఉమారాణి (బిజెపి రాష్ట్ర కార్యదర్శి) విచ్చేసి ఇంటింటికి తిరిగి బిజెపి సభ్యత్వ నమోదును చేయించడం జరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మునుగోడు నియోజకవర్గం సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానంలో ఉందని, మరిన్ని సభ్యత్వాలు చేయించి రాష్ట్రంలో మునుగోడు నియోజకవర్గం పేరు ముందువరుసలలో ఉండాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, దాసోజు బిక్షమాచారి, ఉడుగు వెంకటేశం గౌడ్, ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, కడారి ఐలయ్య, ఎర్ర గణేష్, పర్ని శేఖర్ రెడ్డి, బుడ్డా సురేష్, నల్ల శివప్రసాద్, ఇటికల దామోదర్ రెడ్డి, బాతరాజు లింగస్వామి తదితరులు పాల్గొనడం జరిగినది..



## ఈనెల 18 నుండి మండలాల వారీగా ప్రజాపాలనపై సమీక్ష సమావేశం

మిర్యాలగూడ అక్టోబర్ 15:- (వార్త మిర్రర్) ప్రజాపాలనలో భాగంగా ఈ నెల 18 నుండి మండలాల వారిగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ప్రజాసమస్యలపై ఈ నెల 18న దామరచర్ల మండల పరిషత్ కార్యాలయంలో మండలంకు చెందిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో, ఈ నెల 19న అడవిదేవులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో, ఈ నెల 21న ఉమ్మడి వేములపల్లి మండలం అధికారులతో వేములపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఆయా మండలాల్లో ఎలాంటి ప్రజాసమస్యలున్న ఎమ్మెల్యే ద్వారా అధికారులు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## నవతరానికి వారధి-యువతరం ప్రతినిధి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి.



కల్వకుర్తి అక్టోబర్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి:-పేద ప్రజలు అంటే ప్రాణంగా భావించే వ్యక్తి పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపడం కోసం భవిష్యత్తు నవ తరానికి స్ఫూర్తిగా యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్న వ్యక్తి కాయితీ ఆశాదీప్ రెడ్డి.నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తాంద్ర గ్రామానికి చెందిన కాయితి ప్రభాకర్ రెడ్డి కుమారుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి పేద ప్రజలకు అండగా భవిష్యత్తు యువతరానికి దిక్సూచిగా ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఉంటాడని పేద ప్రజలు తమ కీర్తిని కొనియాడుతున్నారు. ప్రజాసేవ చేయడంలో తనకు తానే సాటి అని గ్రామాల్లోని పేద మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ సహాయమని అర్జించి వచ్చేవారికి ధైర్యాన్నిస్తూ వారికి భరోసా కనిపిస్తున్నారు. వివిధ గ్రామాలలోని మృతి చెందిన వారికి కుటుంబాలకు సహాయం చేయడం, ఆలయాల నిర్మాణానికి విరాళం ఇవ్వడం, అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం, గ్రామాలలోని వివిధ వ్యక్తుల యొక్క కళను గుర్తించి వారికి ఉపాధిని కల్పించడం, ద్వారా స్వయంగా తమకాలపై తమ నిలబడే విధంగా కృషి చేస్తున్నటువంటి ఆశాదీప్ రెడ్డి కి గ్రామస్తులు బ్రహ్మరథం పడుతున్నారు.పేద ప్రజల అభివృద్దే నా అభివృద్ధి అంటూ కాంగ్రెస్ నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి వ్యక్తం చేశాడు. ఎలాంటి పదవి లేకుండా ప్రజాసేవ కార్యక్రమాలలో నిమగ్నమైన వ్యక్తి ఆపద సమయంలో ఓ అన్నగా కుటుంబ పెద్దగా ప్రజల ఆశీర్వాదం పొందుతున్న వ్యక్తి ఆశాదీప్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ప్రజలు ఆశీర్వదిస్తున్నారు.



## ఫీజు రియంబర్స్మెంట్ అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కేటీఆర్ ను కలిసిన రంగారెడ్డి జిల్లా ప్రైవేటు కళాశాలల కమిటీ అధ్యక్షులు రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలోని డిగ్రీ మరియు పీజీ కళాశాలలకు ఫీజు రియంబర్స్మెంట్ 3 సంవత్సరాలుగా కళాశాలలకు బకాయిలు విడుదల చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసిన రంగారెడ్డి జిల్లా ప్రైవేటు డిగ్రీ కళాశాలల కమిటీ అధ్యక్షులు రాపర్తి సురేష్ గౌడ్ ఈ సందర్భంగా కేటీఆర్ తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని డిగ్రీ మరియు పీజీ కళాశాలలకు ఫీజు రియంబర్స్మెంట్ 3 సంవత్సరాలుగా అందడం లేదని తెలిపారు, విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా విదేశీ విద్య, హయ్యర్ ఎడ్యుకేషన్ కు వెళ్లే విద్యార్థులకు సపోర్ట్ చేశామని అన్నారు మూడు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ అందకపోవడంతో కళాశాలలో ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామని నిర్వహణ కూడా కష్టంగా ఉందని అన్నారు ఇప్పటికే డిగ్రీ/ పీజీ కళాశాలలో మూసివేసామని తెలిపారు. సానుకూలంగా స్పందించిన కేటీ రామారావు డిగ్రీ పీజీ కళాశాలలకు ఫీజు రియంబర్స్మెంట్ అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో

## మండలి ఎన్నికలలో
## పి ఆర్ టి యు తెలంగాణ జెండా ఎగరేయాలి.

**– పి ఆర్ టీ యు తెలంగాణ హనుమకొండ జిల్లా అధ్యక్షులు – కురుమ పున్నం చందర్**

**– ప్రధాన ప్రధాన కార్యదర్శి దావు రమేష్ పటేల్**



హనుమకొండ,అక్టోబర్ 15(వార్త మిర్రర్): తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే నల్లగొండ, వరంగల్, ఖమ్మం, కరీంనగర్, మెదక్,అదిలాబాద్ నిజామాబాద్ రెండు ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో పి ఆర్ టి యు తెలంగాణ అభ్యర్థులను గెలిపించాలి.మాజీ శాసనమండలి ఛిప్ విప్ పాతూరి సుధాకర్ రెడ్డి, సారథ్యంలో స్థాపించబడి గత 14 సంవత్సరాలుగా ఉపాధ్యాయ విద్యారంగ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న సంఘం పిఆర్టియు తెలంగాణ. మలిదశ తెలంగాణ ఉద్యమంలో పోరాడి ఉద్యమ స్ఫూర్తిని నింపుకున్న సంఘం పి ఆర్ టి యు తెలంగాణ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉపాధ్యాయ మేధావులకు ఉంది అని కోరారు..రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చాలి, 317 జీవో ,స్పౌజ్ బాధితులకు న్యాయం చేయాలి.తక్షణమే పిఆర్సిని అమలు చేసి,ఉద్యోగులకు రావలసిన డిఎ లను ఆలస్యం చేయకుండా ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతి అని నిరూపించుకోవాలన్నారు..పి ఆర్ టి యు తెలంగాణ సంఘం అంటే బాధ్యతగా విధులు నిర్వహిస్తూ ఉపాధ్యాయ హక్కుల కోసం పోరాడటమే కాకుండా సామాజిక అంశాలపై కూడా స్పందిస్తుందని తెలియజేశారు.. సంఘంలో ఉన్న ప్రతి కార్యకర్తకు స్వేచ్ఛను కలిగి ఉంటారు..రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చెన్నయ్య.అబ్దుల్లా సంఘ పెద్దల సారథ్యంలో ప్రతిపాదించిన అభ్యర్థులను ఈసారి మండలి ఎన్నికలలో గెలిపించి సత్తా చాటాలని ఉపాధ్యాయులను కోరారు..నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలో నియామకం అయ్యి పాఠశాలలో చేరబోతున్న ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ... భావి భారత పౌరులను తయారు చేస్తూ మంచి సమాజ నిర్మాణంలో మనందరం భాగస్వామ్యమవ్వాలని ఉపాధ్యాయులను కోరారు.




**బీర్ల ఐలయ్య కు దసరా శుభాకాంక్షలు తెలియజేసిన**

**ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి,అక్టోబర్ 15 (వార్త మిర్రర్):

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ని మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి



## కేటీఆర్ ను కలవడం గౌరవంగా ఉంది.... కార్పొరేటర్ రాసూరి సునీత

సికింద్రాబాద్,వార్త మిర్రర్ అక్టోబర్ 15..... బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను దసరా పండుగ సందర్భంగా మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత కలిసి పండుగ శు భాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా హస్తినాపురం డివిజన్ బి ఆర్ ఎస్ణ అధ్యక్షుడు ఆందోజు సత్యం చారి జన్మదిన వేడుకలు

ఎల్బీనగర్,15 అక్టోబర్ హస్తినాపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఆందోజు సత్యం చారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం హస్తినాపురం డివిజన్లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సత్యం చారి జన్మదిన వేడుకలకు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున హాజరై గజమాలలు, శాలువాలతో సత్కరించి పెద్ద ఎత్తున కేకులను కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని తన కార్యాలయంలో కలిసిన సత్యం చారిని శాలువాతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకలలో బిఆర్ఎస్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ రెడ్డి, మహేష్ యాదవ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు బీమా పథకం అమలు చేయాలి

మిర్యాలగూడ, అక్టోబర్ 15:-( వార్త మిర్రర్)

గీతన్న భీమా పథకం అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం మండలంలోని తక్కెలపాడు గ్రామంలో ఆ సంఘం 67వ వార్షికోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం ఏర్పడి 67 సంవత్సరాలు అవుతుందని ఇప్పటివరకు చేసిన ఉద్యమాలు సాధించిన ఫలితాలను గుర్తు చేసుకుంటూ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని, సేఫ్టీ మేకులు పూర్తి చేసే వారందరికీ ఉచితంగా ఇవ్వాలన్నారు. సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలన్నారు గీతన్న బీమా పథకం అమలు చేసి సహజ మరణాలు కూడా వర్తుపచేయాలన్నారు. నీరా కేఫ్ టూరిజం శాఖ నుండి తొలగించి టాడి కార్పొరేషన్కు అప్పగించాలన్నారు ప్రతి జిల్లాలో నీరా తాటి ఈత ఉత్పత్తుల కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష రూపాయల ఎక్స్గ్రేషియా నెల రోజుల్లో ఇవ్వాలన్నారు. మెడికల్ బోర్డు విధానం తొలగించి వృత్తిలో ఎక్కడ ప్రమాదం జరిగిన



వర్తింపచేయాలన్నారు. వీటితో పాటు అనేక డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. వార్షికోత్సవాలను కల్లుగీత కార్మికుల అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చౌగాని వెంకన్న, గుండు నాగయ్య గబ్బిల సోమయ్య, నరసింగుల సోమయ్య, జి.శ్రీనివాస్, అంతయ్య, భాస్కర్, బ్రహ్మచారి పాల్గొన్నారు.

# భారతరత్న, మాజీ రాష్ట్రపతి శ్రీ ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించిన - గాజువాక టిడిపి శ్రేణులు

విశాఖపట్నం వార్త మిర్రర్ గాజువాక నియోజకవర్గ టిడిపి శాసనసభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గౌరవనీయులైన శ్రీ పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో, పాత గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారతరత్న మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుక ను ఆయన చిత్రపటానికి పూలమాల ను వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు గర్వించదగ్గ శాస్త్రవేత్తగా, భారతీయులు ముద్దుగా మిస్సైల్ మెన్ ఆఫ్ ఇండియా గా, రక్షణ రంగంలో దిగుమతి చేసే చేసుకొనే స్థాయి నుంచి ఎగుమతి చేసే స్థాయి వరకు, శాస్త్ర సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన, అతి నిరాడంబరమైన జీవితం గడిపిన వ్యక్తి గా దేశానికి ఎనలేని సేవలందించిన వ్యక్తిగా కీర్తిని గడించిన అబ్దుల్ కలాం సేవలు భారతదేశం ఉన్నంతవరకు చిరస్థాయిగా ఉంటాయని అన్నారు. అలాగే నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమం గాజువాక బీసీ విభాగం ఆధ్వర్యంలో బీసీ విభాగం అధ్యక్షులు తమిరె శివప్రసాదరావు ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు చెరుకూరి నాగేశ్వరరావు, గాజువాక నియోజకవర్గ యువత అధ్యక్షులు బలగ బాలు నాయుడు, 65వ



వార్డు టిడిపి ఇన్చార్జి బైపిల్లి గాంధీ, నక్క రాజారావు, మాధవరావు, మాడిస వెంకట్రావు, కూన వెంకట్రావు, సి హెచ్ పోలరావు, కోరికన చంద్రరావు, వంశీకృష్ణ, వికాస్, తదితర యన్ డి ఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.



**మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**- కలిసి శుభాకాంక్షలు తెలిపిన నారాయణపురం మాజీ జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి వెంకటేశం గౌడ్.**

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 15,:( వార్త మిర్రర్) మునుగోడు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మంత్రి పదవి అతి తొందర్లో రావాలని, రాష్ట్రానికి తమరి సేవలు అందించాలని ఎమ్మెల్యే మాజీ జెడ్పీటీసీ కోరడం జరిగింది..

## సీఎం కప్ 2024 నిర్వహణలో

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 15:( వార్త మిర్రర్



భాగంగా రాష్ట్రంలోని 33 జిల్లాలలో టార్చ్ ర్యాలీ నిర్వహణలో భాగంగా టార్చ్ ర్యాలీ జనగామ జిల్లా నుండి యాదాద్రి భువనగిరి జిల్లాకు ప్రవేశిస్తుంది అక్కడినుండి ఈ నెల 17వ తేదీన ఉదయం 8 గంటలకు యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం కప్ టార్చ్ ర్యాలీని యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ కార్యాలయం నుండి భువనగిరి ఫోర్ట్ వరకు నిర్వహించబడుతుందని స్పోర్ట్స్ క్లబ్ నారాయణపురం వ్యవస్థాపక అధ్యక్షులు సిలివేరు సైదులు ఒక ప్రకటనలో తెలపడం జరిగినది. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను తయారు చేయాలని ఉద్దేశంతోటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి సీఎం కప్ పోటీల అవగాహన కోసం నిర్వహించేటటువంటి సీఎం కప్ టార్చ్ ర్యాలీని క్రీడాకారులు యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో టార్చ్ ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు



**విశాఖ పశ్చిమ నియోకవర్గం 60వ వార్డు కార్పొరేటర్ పీ.వీ సురేష్ పై అక్రమంగా రౌడీ షీట్ ఓపెన్ చేసిన కారణంగా ధర్నాలో పాల్గొన్న డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి**

విశాఖపట్నం వార్త మిర్రర్ మాజీ శాసన సభ్యులు,పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త మళ్ళ విజయ ప్రసాద్, అధ్వర్యంలో జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ గారి విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రులు,విశాఖ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీ గుడివాడ అమర్నాథ్ ,శాసనమండలి సభ్యురాలు మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి వరుదు కళ్యాణి ,మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ,సమన్వయకర్తలు, డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్ ,రాష్ట్ర, పార్లమెంట్, సిటీనాయకులు,సీనియర్నాయకులు,కార్పొ%స్త్ర%రేటర్లు,పార్టీ మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మిత్రుని జ్ఞాపకంగా అనాధలకు అన్నదానం

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 15 :( వార్త మిర్రర్ )

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం కేంద్రానికి చెందిన బద్దుల అరవింద్ (అడ్వకేట్) పుట్టినరోజు సందర్భంగా చౌటుప్పల్ లోని అమ్మానాన్న అనాధ ఆశ్రమంలో వారి తోటి స్నేహితులు జ్ఞాపకంగా అశ్రమంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి,అశ్రమంలో ఉన్న అభాగ్యులకు అన్నదాన కార్యక్రమన్నీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మిత్రులు ఉప్పల నాగరాజు,కొండ శ్రీకాంత్,సికిలమెట్ల శివప్రసాద్, పల్లె ఆనంద్, అందే నరేశ్ తదితరులు పాల్గొన్నారు




## వరంగల్ లో పుట్టపాక చేనేత వస్త్ర ప్రదర్శన అమ్మకం

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 15:( వార్త మిర్రర్ )

వరంగల్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రాష్ట్ర హ్యాండ్లూమ్ ఎక్స్పో ఎగ్జిబిషన్ లో పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్ ఇక్కత్ ప్రొడక్ట్స్ వారి చేనేత వస్త్రాల ప్రదర్శన మరియు అమ్మకం నిర్వహించడం జరిగినది. ఈ ఎగ్జిబిషన్ లో పుట్టపాక తేలియా రుమాల్ మరియు చీరలు, సిల్క్, సీకో మరియు కాటన్ చీరలు, సిల్క్ మరియు సీకో ఫ్యాబ్రిక్స్, దుపట్టాలు, టాప్స్, కాటన్ బెడ్ షీట్స్ తదితర అన్ని రకముల చేనేత వస్త్రాలు అమ్మకం జరుగుచున్నది. ఈ చేనేత వస్త్ర ప్రదర్శన స్టాల్ లో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి మహిళా సంఘం ఉపాధ్యక్షులు శ్రీమతి సామల విజయలక్ష్మి నిర్వహిస్తున్నారు. ఈయొక్క ప్రదర్శన కార్యక్రమంలో వరంగల్ జిల్లా చేనేత మరియు జౌళి శాఖ డెవలప్మెంట్ ఆఫీసర్ వెంకటేశం యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు సామల భాస్కర్, హర్షిత్ మరియు తదితరులు పాల్గొన్నారు. తేది. 21/10/2024 వరకు ఎగ్జిబిషన్ జరుగును.



**పసిడి ప్రియులకు అలర్ట్..**

**హైదరాబాద్, విజయవాడలో తులం ఎంత ఉందో తెలుసా..?**

బంగారం అంటేనే కొందరికి బలమైన సెంటిమెంట్. మరికొందరికి ఇన్వెస్ట్‌మెంట్ ఎలిమెంట్. భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులు ఎదురైతే మన దగ్గర ఉన్న బంగారమే మన ఆస్తి. అందుకే.. సంపన్నులకే కాదు.. పేద, మధ్య తరగతి కుటుంబాల్లో సైతం బంగారం ఒక పెట్టుబడి వస్తువుగా మారింది. పసిడి, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది. ఒక్కోసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు ధరలు తగ్గుతూ వస్తుంటాయి.. అయితే.. అంతర్జాతీయ పరిణామాల ప్రకారం బంగారం, వెండి ధరల్లో మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. అయితే.. మూడు నెలల క్రితం భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు.. మళ్లీ పెరిగాయి. ముఖ్యంగా దీపావళి పర్వదినం ముందు పసిడి ధరలు పెరుగుతుండటంతో అందరి దృష్టి వీటిపైనే ఉంది. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి..